# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 25 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 342 | పేజీలు 07 | వెల : 6/-



## ప్రొటెం స్పీకర్‌కు సహాయ నిరాకరణ



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని, దీనిని ఇండియా కూటమి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని కాంగ్రెస్ ఎంపీ రాహు ల్ గాంధీ స్పష్టం చేశారు. పార్లమెంట్ ప్రాంగణం లో ఆయన సోమవారం విలేఖరులతో మాట్లాడా రు. ఈవిధమైన దాడి తమకెవరికీ అంగీకారం కా దని పేర్కొన్నారు. ప్రతిపక్షాల సందేశం ప్రజలకు చేరుతోందా? అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ తమ సందేశం ప్రజలకు చేరుతోందన్నారు. ఏ శక్తీ రాజ్యాంగాన్ని తాకలేదని, దాన్ని తాము రక్షిస్తామ ని చెప్పారు. ఇదిలా ఉండగా 18వ లోక్‌సభ మొద టి సమావేశాలు ప్రారంభం సందర్భంగా ప్రతిపక్ష ఎంపిలు పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన తెలిపారు. రాజ్యాంగ ప్రతిని చేతపట్టుకుని రాజ్యాంగా న్ని రక్షించాలని నినాదాలు చేశారు. తరువాత ఎ క్స్ పోస్ట్‌లో రాహుల్ నరేంద్రమోడీపై విమర్శలు గుప్పిస్తూ తన ప్రభుత్వాన్ని కాపాడుకునే పనిలో మోడీ నిమగ్నమయ్యారన్నారు. బలమైన విపక్షం ఇండియా కూటమి ప్రజల గొంతు బలంగా వినిపిస్తుందని, ప్రధాని మోడీ జవాబుదారీ కాకుండా తప్పించుకోకుండా చూస్తామన్నారు. "ఎన్‌డిఎ ప్ర భుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి 15 రోజుల్లోనే ఘోరమైన రైలు ప్రమాదం, కశ్మీర్‌లో ఉగ్రదాడి, రైళ్లలో ప్రయాణికుల బాధలు, నీట్‌స్కామ్, నీట్‌పీజీ రద్దు, యుజిసి నెట్ పేపర్ లీక్, పాలు, కాయధాన్యాలు, గ్యాస్, టోల్ ధరలు పెరుగుద ల, అడవులు అగ్నికి ఆహుతి కావడం, నీటి సంక్షో భం, హీట్‌వేవ్‌లో సదుపాయాలు కరువై మరణా లు సంభవించడం జరిగాయి' అని రాహుల్ వ్యా ఖ్యానించారు.

# రక్షణ భూములివ్వండి!

- రోడ్లు, ఫ్లైఓవర్లు, ఇతర మౌలిక వసతులకు అవసరం
- మా 2,462 ఎకరాలను ఆర్‌సీఐ వాడుకుంటోంది
- బదులుగా 2450 ఎకరాల భూములను ఇవ్వండి
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- నేడు కాంగ్రెస్ అగ్రనేతలతో రేవంత్ భేటీ
- పీసీసీ అధ్యక్షుడు, నామినేటెడ్ పదవుల భర్తీ, మంత్రివర్గ విస్తరణపై చర్చించే అవకాశం



న్యూఢిల్లీ : హైదరాబాద్‌తోపాటు నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో రహదారుల విస్తరణ, ఫ్లైఓవర్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకుగాను రక్షణశాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రావిర్యాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వానికి చెందిన 2,462 ఎకరాల భూములను ఇమారత్ పరిశోధన కేంద్రం (ఆర్‌సీఐ) ఉపయోగించుకుంటున్నందున రక్షణశాఖ భూములు 2,450 ఎకరాలను తమకు బదలాయించాలని కోరారు. దీంతో పాటు వరంగల్ సైనిక్ స్కూల్‌కు అనుమతులు పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం రాజ్‌నాథ్‌తో 17 అశోకా రోడ్‌లోని ఆయన నివాసంలో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం, రక్షణ శాఖ భూముల పరస్పర బదిలీకి అంగీకరించాలని కోరారు. వరంగల్‌కు సైనిక్ స్కూల్‌ను గతంలోనే కేంద్రం మంజూరు చేసినా.. అప్పటి కేసీఆర్ సర్కారు నిర్లక్ష్యం వహించందని, స్కూల్ నిర్మాణానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆ అనుమతుల గడువు ముగిసినందున వాటిని పునరుద్ధరించాలని, లేదంటే తాజాగా మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఎం వెంట కాంగ్రెస్ ఎంపీలు కడియం కావ్య, గడ్డం వంశీ, మల్లు రవి, రఘురామిరెడ్డి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్ ఉన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికిగాను బీఎల్‌సీ మోడల్‌లో తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. నిరుపేదలకు వారి సొంత స్థలాల్లో 25 లక్షల ఇళ్లు నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాజ్‌నాథ్‌సింగ్‌తో భేటీ అనంతరం ఖట్టర్‌ను ఆయన నివాసంలో రేవంత్ కలిశారు. తమ ప్రభుత్వం నిర్మించాలని భావిస్తున్న 25 లక్షల ఇళ్లలో 15 లక్షలు ఇళు పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయని, వాటిని లబ్ధిదారు ఆధ్వర్యంలోని వ్యక్తిగత ఇళ్ల నిర్మాణం (బీఎల్‌సీ) పద్ధతిలో నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు. ప్రధానమంత్రి ఆవాస యోజన (పట్టణ) పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నందున 2024-25 సంవత్సరానికి ఈ పథకం కింద మంజూరు చేసే ఇంటి నిర్మాణ వ్యయం నిధులు పెంచాలని కోరారు. రాష్ట్రంలో తాము నిర్మించే ఇళ్లను పీఎంఏవై(యు) మార్గదర్శకాల ప్రకారం నిర్మించనున్నట్లు తెలిపారు. దీని కింద ఇప్పటివరకు తెలంగాణకు 1,59,372 ఇళ్లు మంజూరు చేసి రూ.2,390.58 కోట్లు గ్రాంటు కింద ప్రకటించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అయితే ఇందులో ఇప్పటివరకు కేవలం రూ.1,605.70 కోట్లు మాత్రమే విడుదల చేశారని, మిగతా నిధులు విడుదల చేయాలని ఖట్టర్‌కు విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద చేపట్టే పనులు పూర్తి కానందున.. మిషన్ కాలపరిమితిని వచ్చే ఏడాది జూన్ వరకు పొడిగించాలని కోరారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్, కరీంనగర్‌లో పనులు చేపట్టినట్లు తెలిపారు. వరంగల్‌లో ఇవి 45 పనులు పూర్తయ్యాయని, రూ.518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇక కరీంనగర్‌లో 25 పనులు పూర్తయ్యాయని, రూ.287 కోట్ల వ్యయంతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయని వివరించారు.

### నేడు కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీ

సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీ కానున్నట్లు తెలిసింది. సోనియా,

మిగతా 7లో..



# భారీగా బదిలీలు..

- ఒకేసారి 40 మంది ఐఏఎస్ లకు స్థానచలనం
- ఇద్దరు ఐపీఎస్‌లు, ఒక ఐఎఫ్ఎస్, మరో నాన్‌క్యాడర్ కూడా!
- ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా సందీప్‌కుమార్ సుల్తానియా
- సాధారణ పరిపాలన శాఖ పూర్తిస్థాయి కార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డి
- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి అదనపు బాధ్యతలు
- అశోక్‌రెడ్డి, ఈవీ నర్సింహారెడ్డికి మళ్లీ కీలక బాధ్యతల అప్పగింత

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం భారీస్థాయిలో 40 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. మరో ఇద్దరు ఐపీఎస్ అధికారులు, ఒక ఐఎఫఎస్ అధికారి, ఒక నాన్-కేడర్ అధికారిని బదిలీ చేసి పోస్టింగులు ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం జీవో (నంబర్ 876) జారీ చేశారు. 1998 బ్యాచ్ సీనియర్ ఐఏఎస్, పంచాయతీరాజ్, గ్రామీణాభ్రిద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీపకుమార్ సుల్తానియాకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిచ్చింది. ఆయనను ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా నియమించింది. ప్రణాళిక శాఖ అదనపు బాధ్యతలు అప్పగించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు మరో ముఖ్యకార్యదర్శిని నియమించే వరకూ ఆ బాధ్యతల్లో కొనసాగాలని ఆదేశించింది. హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలికి.. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించింది. కీలకమైన సాధారణ పరిపాలన(జీఏడీ) శాఖకు పూర్తిస్థాయి కార్యదర్శిగా సి.సుదర్శన్ రెడ్డిని నియమించింది. ఉద్యానవన శాఖ డైరెక్టర్‌గా ఉన్న కె.అశోక్‌రెడ్డిని బదిలీ చేసి, కీలకమైన వాటర్ బోర్డు ఎండీగా నియమించింది.

మిగతా 7లో..

# ఫిరాయింపులపై సుప్రీంకు..



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

బిఆర్ఎస్ ఎంఎల్ఏలు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటాన్ని ఆ పార్టీ సీరియస్‌గా పరిగణిస్తోంది. బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎంఎల్ఏలు వరుసగా పార్టీ మారుతున్న నేపథ్యంలో అప్రమత్తమైన పార్టీ అధిష్టానం ఎంఎల్ఏల అనర్హతపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్ర జల తీర్పుకు వ్యతిరేకంగా తమ పార్టీని వీడి కాంగ్రెస్‌లో పార్టీలో చేరుతున్న ఎంఎల్ఏల అనర్హత విషయంలో న్యాయపోరాటానికి పార్టీ సిద్ధమైనట్లు తెలిసింది.

ఈ మే రకు న్యాయ నిపుణలతో చర్చిస్తున్నట్లు సమాచారం. సు ప్రీం కోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెల ల్లో అనర్హత పిటిషన్‌పై సభాపతి, స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గులాబీ పార్టీ ప్రస్తావిస్తున్నట్లు తెలిసింది. ఉ న్నత న్యాయస్థానం తీర్పులో పేరా నెంబర్ 30, 33 ప్ర కారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవస రం ఉందని ప్రస్తావించినట్లు సమాచారం. బిఆర్ఎస్ పా ర్టీ నుంచి గెలిచిన ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరి మూడు నెలలు పూర్తి కావస్తుంది.

ఈ నెల 27న ఆయన అనర్హత అంశంపై హైకోర్టులో విచారణ జరగనుంది. హైకోర్టు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయకుంటే, సుప్రీంకోర్టుకు వెళ్లాలని బిఆర్ఎస్ భావిస్తున్నట్లు తెలిసింది. దానం నాగేందర్‌తో పా టు పార్టీ మారిన ఎంఎల్ఏల అందరిపై ఒకేసారి బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు సమాచారం.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
25-06-2023


# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేయాలని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా సోమవారం బోధన్ ఆర్డీవో కార్యాలయంలో కార్యాలయ అధికారికి వినతిపత్రం అందించారు. లబ్దిదారులను ఎంపిక చేసి వారం రోజులలోపు పంపిణీ చేస్తామని గత ఏడాది తహసీల్దార్ ఇచ్చిన హామీతో తాము చేపట్టిన సమ్మెను విరమించడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం నిరుపేదలైన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయాలని కోరారు.

# సీఎం,ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని పెంటఖుర్దు గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ డెలిగేట్ గంగా శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాలలో భాగంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు గణపతి రెడ్డి, అల్లె రమేష్, మాజీ ఎంపీటీసీ చీల శంకర్, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. సిడిపిఓ జానకి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు గల అంగన్వాడీ విద్యార్థులకు టీచర్లు విద్యా బోధన ఎలా చేయాలో వివరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ జానకి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రం నుండి విచ్చేసిన శిక్షకురాళ్లు ఆసియా బేగం, రాధ లక్ష్మీ లు బోధన్ ప్రాజెక్ట్ పరిధిలోని 331 అంగన్వాడి కేంద్రాల టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జాదవ్, సూపర్వైజర్ రాధిక, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్..ప్రజావాణికి 164 ఫిర్యాదులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 164 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, డీఆర్డీఓ సాయాగౌడ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ బెయిల్‌పై హైకోర్టు స్టే..

## 26న సుప్రీం విచారణ

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిఇంది. తన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు విధించిన స్టేను సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో కేజ్రీవాల్ వి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. దీనిపై జూన్ 26న సుప్రీం కోర్టు విచారణ చేపట్టనున్నది . ఈ సందర్భంగా సుప్రీం కోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును ఢిల్లీ హైకోర్టు అసాధారణ పద్ధతిలో నిర్వహించినట్టు గుర్తించామని కోర్టు వ్యాఖ్యానించింది. అదే రోజున తీర్పు చెప్పకుండా హైకోర్టు ఉత్తర్వులను రిజర్వు చేసిందని సుప్రీం ధర్మాసనం ప్రస్తావించింది. అయితే తుది ఉత్తర్వులు రాకముందే దానిపై స్టే విధించి అదే ఆరోపిత తప్పును చేయబోమని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కారణం గానే విచారణను వాయిదా వేసింది. కేజ్రీవాల్ కేసులో ఢిల్లీ లోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం రౌస్ అవెన్యూ కోర్టులో బెయిల్ వచ్చింది. అయితే బెయిల్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

# ఆశ వర్కర్లకు నూతన పరీక్ష విధానం రద్దు చేయకుంటే పోరాటాలు ఉధృతం చేస్తాం

**సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ హెచ్చరిక**

**పారితోషకం లేని బీసీజి సర్వేను**

**నిలిపివేయాలని డిమాండ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆశా వర్కర్లకు నూతన పరీక్ష విధానం రద్దు చేయని పక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ధర్నా చౌక్ వద్ద తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం నూర్జహాన్ మాట్లాడుతూ కొత్తగా ప్రవేశ పరీక్ష పెట్టే విధానం రద్దు చేయాలని, ఫిక్స్డ్ వేతనం రూ.18,000లుగా నిర్ణయించాలని, బీసీజీ సర్వే నిలుపుదల చేయాలని తదితర 24 డిమాండ్లపై పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కొత్తగా ప్రవేశపరీక్ష పెట్టాలని ప్రయత్నం చేస్తే ఆశ కార్యకర్తలు తిరగబడి ఆ ప్రయత్నాన్ని రద్దు చేశారన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఆశా కార్యకర్తలకు ప్రవేశ పరీక్ష పెట్టాలని ప్రయత్నిస్తుందన్నారు. దీనితోపాటు రాష్ట్రంలో ఎక్కడలేని జిల్లాలో ప్రయోగాత్మకంగా బీసీజీ సర్వే పేరుతో కొత్త సంస్కరణ తీసుకురావడం జరుగుతోందని అన్నారు. ఉన్న పనులు చేయడానికి సమయం, శక్తి సరిపోవటం లేదని, కొత్త కొత్త సంస్కరణలు రాష్ట్ర హెల్త్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఎగ్జామ్ విధానాన్ని, బీసీజీ సర్వే విధానాన్ని అమలు చేయాలని ఆశా కార్యకర్తలను ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. ఆశా కార్యకర్తలు గత 19 సంవత్సరాలుగా గ్రామాల్లో బస్తీల్లో బీపీ, షుగర్, థైరాయిడ్ మాతా శిశు సంరక్షణ, కరోనా వంటి విపత్కర అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు ప్రజలకు ముందుండి పనిచేస్తున్నారు. నేషనల్ హెల్త్ ఆర్గనైజేషన్ వీరిని హెల్త్ గ్లోబల్ లీడర్ గా గుర్తించారని, అలాంటి స్కిల్ ఆశా కార్యకర్తలకు మళ్లీ నూతన ప్రవేశ పరీక్ష విధానాన్ని తీసుకురావడం చాలా శోచనీయం అన్నారు. ఈ ప్రవేశ పరీక్ష పెట్టడం వల్ల ఆశా కార్యకర్తల్లో భయాందోళనలు ప్రారంభం అయ్యాయని, ఉ ద్యోగులు తొలగించే విధంగా ఈ పద్ధతి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ ఎగ్జామ్ వల్ల వీరికి ప్రమోషన్స్ గాని ఏఎన్ఎం వెయిట్ గాని ఇచ్చే పరిస్థితి లేదని, అలాంటి విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, రాష్ట్రంలో ఎక్కడలేని సర్వే బీసీజీ సర్వే రాష్ట్ర కమిషనర్ నుంచి సర్కులర్ వచ్చిందన్నారు. ఈ బీసీజి సర్వేకు ఒక రూపాయి కూడా పారితోషికం ఇవ్వడం లేదని, అదనంగా జిరాక్స్ ఖర్చులు కూడా ఆశా కార్యకర్తలు భరించేలా చూస్తున్నారన్నారు. కాబట్టి వారితోష్కం లేని బీసీజి సర్వే ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గతంలో జిల్లాలో ఎస్బి టెస్టులను ఉచితంగా చేయించారని, ఇప్పుడు బీసీ సర్వేని కూడా ఉచితంగా చేయించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి కానీ తెలంగాణ ఆశా వర్కర్స్ ఈ సర్వే చేయడానికి ఒప్పుకోవడం లేదు కాబట్టి ఈ పద్ధతిని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ప్రతినెల రెండో తేదీన జీతాలు ఇచ్చేది ప్రస్తుత ప్రభుత్వం రెండు మూడు నెలలకు ఒకసారి జీతాలు ఇవ్వడం, నెలలో 15 నుంచి 20 తారీకు లోపు జీతాలు ఇవ్వడం జరుగుతున్నదని, దీనివల్ల ఆశా కార్యకర్తలకు ఆర్థిక సమస్యలు వస్తున్నాయి కాబట్టి ప్రతినెల రెండవ తేదీన జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కోశాధికారి రేణుక, జిల్లా ఉపాధ్యక్షులు సుకన్య, స్వప్న, దివ్య, విజయ, లలిత, సలీమా, రేణుక రేవతి, చంద్రకళ, లలితా, లతా ఇతరులు పాల్గొన్నారు.

# డ్రగ్ వ్యతిరేక దినోత్సవ ర్యాలీ విజయవంతం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ సైకియాట్రిక్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర బ్రాంచ్, ఇందూర్ న్యూరో సైకియాట్రిక్ ఆస్పత్రి డాక్టర్ విశాల్ డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 26న అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కలెక్టర్ గ్రౌండ్ నుంచి రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా జాతీయ ఇండియన్ సైకియాట్రిక్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రాటి, సోమిరెడ్డి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, నిజామాబాద్ హాజరై మాట్లాడుతూ మత్తు పదార్థాలు అనునది ఆరోగ్యానికి ప్రమాదకరం అని, దీని నిర్మూలన కోసం వైద్యశాఖ కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర బ్రాంచ్ చేస్తున్న అవగాహన సదస్సులు మత్తు పదార్థాల నిర్మూలన నివారణ, చికిత్సల కొరకై నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు కూడా ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇండియన్ సైకియాట్రిక్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ జార్జి రెడ్డి, డాక్టర్ లోకేష్ రెడ్డి, డాక్టర్ విశాల్ ఆకుల, డాక్టర్ ఫనికాంత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ నారాయణరావు, డాక్టర్ మినహాస్ నసిరాబాది వీరితోపాటు ప్రముఖ సామాజిక కార్యకర్తలు జీవన్రావు , జిలకర విజయానంద్, రోటరీ క్లబ్ నిజామాబాద్ ప్రతినిధులు, లయన్స్ క్లబ్ నిజామాబాద్ ప్రతినిధులు, జెసిఐ నిజామాబాద్ ప్రతినిధులు, నవ్యభారతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు, ఎన్సిసి క్యాడేట్ నలంద హై స్కూల్ విద్యార్థులు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, వారియర్ డిఫెన్స్ అకాడమీ, ట్రాఫిక్ పోలీస్ శాఖ, టాక్ వండో అసోసియేషన్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# అజ్మీరా రాంజీ మృతి పట్ల సంతాపం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అజ్మీరా రాంజీ అకాల మరణం చెందడం పట్ల టీఎన్జీఓ ల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం సంతాపం వ్యక్తం చేసింది. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో అజ్మీరా రాంజీ చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, కలెక్టరేట్ ఏ. ఓ. ప్రశాంత్, టీఎన్జీఓ ల సంఘం జిల్లా అధ్యక్షు డు అలుక కిషన్, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అజ్మీరా రాంజీ అందించిన సేవలను కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

# ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదములు

## తెలిపిన బొర్లం గ్రామ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

కాంగ్రెస్ లో చేరిన తర్వాత నిజాంసాగర్ నీటిని కేనాల్ లోకి వదులడానికి వచ్చిన బాన్స్ వాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ని కలసి నీటిని వదిలినందుకు నియోజకవర్గం రైతుల తరుపున ధన్యవాదములుతెలిపిన బోర్లం గ్రామ నాయకులు నేర్రే నర్సింలు, కే. శ్రీనివాస్ రెడ్డి, గోపన్ పల్లి సాయిలు, రాజేశ్వర్ గౌడ్ ,జలీల్, మన్నె చిన్న సాయిలు, నల్లోళ్ల సాయిలు ,డాక్టర్ సాయిలు, జగ్గా ఆనంద్ కుమార్ ,తదితరులు, పాల్గొన్నారు.

# నీట్ లీకేజీ పై బాధ్యత వహించి

# ప్రధాని మోడీ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రాలకే ఇవ్వాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నీట్ లీకేజీ పైన బాధ్యత వహించి ప్రధాని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రాలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎన్ ఎస్ యు ఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు, ఏఐపిఎస్యు, పిడిఎస్యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురాం, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ ఎంబీబీఎస్, ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్-యూజీ ఎంట్రన్స్ లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి దేశవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నెలకొన్న అనుమానాలను దేశ ప్రధాని మోదీ స్పందించకపోవడం సిగ్గుచేటని, బిహార్ లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ కేంద్రం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని నరేంద్ర మోడీ ప్రభుత్వం పై వారు మండి పడ్డారు. నీట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి మొదటి ర్యాంకు ఎలా..? నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తావిస్తుందో స్పష్టంగా అర్థం అవుతున్నదన్నారు. ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం చూస్తే బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులు సమాధానం సమాధానం చెప్పాలన్నారు. కేంద్రం ప్రభుత్వాన్ని నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాం ను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని, కోచింగ్ సెంటర్లు పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో పెపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. విద్యార్థులకు, దేశ ప్రజలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్, పిడిఎస్యు నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, ఏఐపిఎస్యు జిల్లా కార్యదర్శి అనిల్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దీపిక, నాయకులు సందీప్, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు అషూర్, అనిల్ తదితదిరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
25-06-2023


# దుబ్బ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ఇన్నర్ వీల్ క్లబ్ ల చేయూత

### త్రాగునీరు, హ్యాండ్ వాష్ సౌకర్యం ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ పాఠశాలల విద్యను పటిష్టం చేయడంలో భాగంగా ఇన్నర్ వీల్ క్లబ్ నిజామాబాద్ మహిళా క్లబ్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. సమాజ సేవా కార్యక్రమాలలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ మహిళలు తమ వంతు బాధ్యతగా సమాజానికి సేవలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ వారికి అవసరమైన త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో ఎంతో మంది పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తుంటారని, ప్రశాంతమైన వాతావరణంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తే వారికి ఉజ్వల భవిష్యత్తును అందించిన మారవుతామని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్షులు సుజాత పాండు, డాక్టర్ స్రవంతి చిద్రవార్ అన్నారు. అదేవిధంగా ఇక్కడ చదువుతున్న విద్యార్థులు సైతం ఇలాంటి మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకోవడంతోపాటు తమ ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా నేర్చుకొని ప్రయోజకులుగా ఎదగాలని సూచించారు. అంతేకాకుండా ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. అయితే ఇటీవల ఇదే పాఠశాలలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ సందర్భంగా ఇన్నర్ వీల్ బృందం పాఠశాలను సందర్శించి పరిశీలించిన నేపథ్యంలో ప్రధానోపాధ్యాయుడు గంగయ్య ప్రతిపాదన మేరకు సుమారు లక్ష రూపాయల ఖర్చును వెచ్చించి ఈ త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు క్లబ్ సభ్యులంతా చేయి చేయి కలిపి వాటర్ ట్యాంక్, హ్యాండ్ వాష్ ఏరియాను నిర్మించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తరఫున ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు సుజాత పాండు, సులోచన రాణి, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ స్రవంతి చిద్రవార్, నందిని గిల్డా, డాక్టర్ మానస, సప్న అల్రెజ, క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

### హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండు...



టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద.

రెండు లక్షల రైతు రుణమాఫీని ఏకకాలంలో మాఫీ చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో,బిచ్కుంద మండల కాంగ్రెస్ శ్రేణులు, రైతులు, హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విట్టల్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15 కల్లా రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని హరీష్ రావు నికోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్, ఉపాధ్యక్షులు రవి దేశాయి,రాజు పటేల్,సిద్ధప్ప పటేల్, బాలకృష్ణ మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ ని ప్రకటించాలి

### గ్రూప్ -2, గ్రూప్ -3 పోస్టులను పెంచాలి

### పోటీ పరీక్షల విద్యార్థుల డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మెగా డీఎస్సీ ని ప్రకటించాలని, గ్రూప్-2, గ్రూప్ 3 పోస్టులను పెంచాలని పోటీ పరీక్షల విద్యార్థులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు, నిరుద్యోగులు విద్యార్థి సంఘాల నాయకులు అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఇందులో బాగంగా బివిఎం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ బట్టు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం, మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. అందులో భాగంగా డిమండ్లు ఈ విధంగా ఉన్నాయి. మెగా డీఎస్సీ నీ ప్రకటించాలి, డీఎస్సీ పరీక్షను సెప్టెంబరు లో నిర్వహించాలి, టీచర్ల బదిలీలు ప్రమోషన్ల ద్వారా ఏర్పడిన ఖాళీలను కూడా ఈ డీఎస్సీ లో నే భర్తీ చేయాలి, గ్రూప్ 2, గ్రూప్ 3, పోస్టులను పెంచాలి. కొత్తగా టెట్ ఉత్తీర్ణత సాధించిన వారికి డీఎస్సీ పరీక్ష రాయడానికి అవకాశం కల్పిస్తూ 3నెలల నిర్ణీత సమయాన్ని కేటాయించాలని పలు డిమాండ్లను ప్రతిపాదించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, ఉద్యోగ ఆశావహులు శంకర్, లక్ష్మణ్, ప్రవీణ్, నర్సయ్య, స్పందన, రుక్మిణి, కృష్ణవేణి, రాధిక, చంద్రభాగ్య, స్వరూపరాణి, విమల, మమత, వీణా, లత, కల్పన, జ్యోతి, మహాలక్ష్మి, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమర వీర స్థూపావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అమరవీర కామ్రేడ్ డీవీ కృష్ణ స్మారక స్థూపావిష్కరణను, వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ (ఎం.ఎల్)మాస్ లైన్ నిజామబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ ఆఫీస్ కోటగల్లీలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ డి. వి. కృష్ణ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యునిగా, రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యునిగా సుదీర్ఘకాలం పనిచేశారని, ఐఎఫ్టియు ఆలిండియా ప్రధాన కార్యదర్శిగా, బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారన్నారు. 50 సంవత్సరాల విప్లవ జీవితమంతా విప్లవోద్యమం నిర్మించటానికి చివరిదాకా కామ్రేడ్ డి. వి. కృష్ణ చేసిన కృషికి గుర్తుగా ఆయన స్మారక స్థూపాన్ని నిర్మించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే. జీ. రాంచందర్, కే. రమ తదితరులు, వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి ముఖ్య నాయకులు హాజరవుతున్నారన్నారు. జిల్లాలోని కార్మికులు కర్షకులు, విప్లవ అభిమానులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న, సహాయ కార్యదర్శి సాయగౌడ్, నాయకులు గంగాధర్, పిడిఎస్యు జిల్లా




ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, పిడిఎస్యు నగర అధ్యక్షుడు ఎస్కే అషూర్ పాల్గొన్నారు.

# జీజీహెచ్ వద్ద జూనియర్ డాక్టర్ల సమ్మె

### సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదు

### జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్యవిభాగం

ప్రభుత్వం జూనియర్ డాక్టర్స్ సమస్యలు పరిష్కరించాలని జూనియర్స్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్, ఉపాధ్యక్షుడు సురేష్ డిమాండ్ చేశారు. జూనియర్ డాక్టర్ల సమస్యల పరిష్కారం కోసం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద సమ్మె చేపట్టారు. సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి నెలా 10వ తేదీలోగా స్టైఫండ్ జమ చేసేలా గ్రీన్ చానల్ ఏర్పాటు చేయాలన్నారు. సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెండ్లకు రూ.1.25 లక్షల గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. పదేండ్లు పూర్తయిన నేపథ్యంలో ఎంబీబీఎస్ సీట్లలో 15 శాతం ఉమ్మడి కోటాను తెలంగాణ విద్యార్థులకే దక్కేలా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్టల్ భవనాలను నిర్మించకపోవటంతో పీజీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మౌలిక వసతులు మెరుగు పరచాలన్నారు. జూనియర్ డాక్టర్ల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు జూనియర్ డాక్టర్ల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు.

# సీఎంకు పాలాభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, షబ్బీర్ అలీ.చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం పాలభిషాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఫీకాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో ప్రకటించినందుకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు హర్షది రేఖలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి, పెద్ద మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టెంట్ హౌస్ స్వామి, నాయకులు వడ్ల శ్రీనివాస్, ఎల్లం రెడ్డి, మన్నె శ్రీనివాస్, బుడ్డ సత్తయ్య, ఈశ్వర్ రెడ్డి, తిప్పని ఇస్తారి, వడ్ల బ్రహ్మానందం, బాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ఆయకట్టు రైతులు సాగునీటిని వృథా చేయొద్దు



### మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి....

### జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత్రావు....

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

నిజాంసాగర్ ఆయకట్టు రైతులు నిజాంసాగర్ నుండి వదిలిన సాగునీటిని వృథా చేయొద్దని మాజీ స్పీకర్, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నిజాంసాగర్ మండలంలోని నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రధాన కాలువ ద్వారా వానాకాలం పంటల సాగుకు స్థానిక జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావుతో కలిసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 1932 లో నిజాంసాగర్ ప్రాజెక్టును నిర్మించారని, ప్రాజెక్టు కింద మొత్తం 2.70 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండేదని, కానీ ప్రాజెక్టు లోకి సరిగ్గా నీళ్ళు రాకపోవడంతో ఆయకట్టు తగ్గిపోయిందన్నారు. ప్రస్తుతం అలీసాగర్ వరకు ఉన్న 1.30 లక్షల ఎకరాలు నిజాంసాగర్ పరిధిలో ఉన్నదని,మొత్తం పది మండలాల పరిధిలో రైతులు పంట సాగు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోనే మొదటగా ఈ ప్రాంతంలోని రైతులు రోహిణి కార్తె లోనే నార్లు పోసి త్వరగా నాట్లు వేస్తారని, గత ఏడాదిలాగానే ఈ సంవత్సరం కూడా జూన్ నెలలోనే నీళ్ళు విడుదల చేయాలని రైతులు కోరారన్నారు. రైతుల కోరికను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. రైతుల కోరిక మేరకు సాగునీటి శాఖ అధికారులను సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి అనుమతితో వానాకాలం పంటల సాగుకు నీటిని విడుదల చేశామన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 17.6 టిఎంసి లు. ప్రాజెక్టులో ప్రస్తుతం 4.3 టిఎంసి ల నీరు ఉన్నాయని, ఇందులో డెడ్ స్టోరేజ్ పోను 3. 6 టిఎంసి నీరు కాలువలకు విడుదల చేయవచ్చన్నారు. ఒకవేళ సమయానికి వర్షాలు కురవక ప్రాజెక్టులోకి నీళ్ళు రాకపోతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ నుండి 2 టిఎంసి ల నీరు తీసుకోవడానికి అవకాశం ఉన్నదన్నారు. నీటిని విడతల వారిగా విడుదల చేస్తామని,మొదటి విడతలో భాగంగా 1400 క్యూసెక్కులను విడుదల చేస్తున్నామని, మొదటి విడతలో నాట్లు వేసుకునేందుకు 15 రోజులు కాలువకు నీటి విడుదల జరుగుతుందన్నారు.తర్వాత ఒక్కో విడతలో పది రోజులు నీటి విడుదల జరుగుతుందని, వర్షాకాలం కాబట్టి వానలతో కొంత మేలు జరుగుతుందన్నారు. సాగునీటిపై రెవిన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేసి అన్ని డిస్ట్రిబ్యూటరీలకు నీళ్ళు సమంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు నీటిని వృదా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. ప్రభుత్వానికి, అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ప్రాజెక్టు లలో నీళ్ళు లేని కారణంగా రాష్ట్రంలోని ఏ సాగునీటి ప్రాజెక్టు ఆయకట్టుకు కూడా ఈ ఏడాది వానాకాలం పంటల సాగుకు నీరు విడుదల చేయలేదన్నారు.కవలం నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి మాత్రమే నీటి విడుదల జరిగిందన్నారు.గత ఏడాది యాసంగిలో నీటి విడుదల క్రమబద్ధీకరణ చేసి పొదుపుగా వాడడంతో ప్రస్తుత వానాకాలం సాగుకు నీళ్ళు మిగిలాయని, నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి నీటి విడుదలకు అనుమతించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సాగునీటి శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పోచారం రైతుల తరుపున ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, జడ్పీ చైర్ పర్సన్ దాఫెదార్ శోభ రాజు,జ్యోతి దుర్గారెడ్డి,నీటి పారుదల శాఖ ,మల్లికార్జున్. నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణిని లేకుండా చేసేందుకు కేంద్రం కుట్ర

### సింగరేణికి నేరుగా బొగ్గు గనులు కేటాయించాలి

### ఐఎన్టీయూసీ నేత కాంపెల్లి సమ్మయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి సంస్థను లేకుండా చేసేందుకు కుట్ర చేస్తుందని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టీయూసీ)కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య ఆరోపించారు. సోమవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఆరు జిల్లాలలో లక్షలాదిమంది ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసి, ప్రజల నోట్లో మట్టి కొట్టే పరిస్థితిని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువస్తుందని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి సంస్థకు వేలంలో కాకుండా నేరుగా సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు.బొగ్గు గనులను వేలంపాట ద్వారా కేటాయించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన ఎంఎండిఆర్ చట్టానికి అప్పట్లో టిబిజికెఎస్ మాతృ సంస్థ అయిన బిఆర్ఎస్ పార్టీ, వారి ఎంపీలు మద్దతు తెలిపారని గుర్తు చేశారు. అదే చట్టంలో వేలంలో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తుల మేరకు నేరుగా రాష్ట్రానికి బొగ్గు బ్లాక్లు కేటాయించాలని పొందుపరచబడిందని తెలిపారు. అయినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేరుగా సింగరేణి పరిధిలోని బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలని కోరినప్పటికీ, బొగ్గు గనులను కేటాయించకుండా, ప్రధానమంత్రి తో సంప్రదింపులు జరుపుతానని సికింద్రాబాద్ బిజెపి ఎంపీ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దాటవేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. దీనిని సింగరేణి కార్మికులు, రాష్ట్ర ప్రజలందరూ తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రైవేట్ బొగ్గు గనులు వస్తే సింగరేణి పరిశ్రమ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సింగరేణి పరిధిలో పుష్కలంగా బొగ్గు విక్షేపాలు ఉన్నాయని, వాటికి వెలికి తీసే సామర్థ్యం సింగరేణి కలదని స్పష్టం చేశారు. సింగరేణి యాజమాన్యం 10 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, పర్యావరణ, అటవీ శాఖల అనుమతులు పొంది, ప్రజాభిప్రాయ సేకరణ చేసిన ప్రాజెక్టులను సైతం కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు. గత పది సంవత్సరాలుగా సింగరేణి సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పదివేల కోట్ల రూపాయల రాయల్టీ రూపంలో అందించిందని, అదేవిధంగా కేంద్రానికి 20 రకాల పన్నులు, రాష్ట్రానికి 9 రకాల పన్నులు చెల్లిస్తుందని, అవే కాకుండా డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ నిధుల కింద సింగరేణి



ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి పనులు నిర్వహిస్తూ, పాలక ప్రభుత్వాలకు తోడ్పడు అందిస్తుందని గుర్తు చేశారు.అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను లేకుండా చేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు. వేలంపాట నిర్వహించకుండానే సింగరేణి పరిధిలోని బొగ్గు బ్లాక్లను సింగరేణికే కేటాయించాలని లేనిపక్షంలో ప్రజా ఆగ్రహాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలిసేలా ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి పోరాటే సంఘమని చేసిన ప్రచారాన్ని నమ్మి సింగరేణి కార్మికులు ఏఐటీయూసీ యూనియన్ కు ఏరియాలో పట్టం కట్టారని, కానీ ఏఐటీయూసీ నాయకత్వం తమ యూనియన్ ప్రతినిధులను కాపాడుకుంటూ, కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీ చేస్తున్నారని ఆరోపించారు. ఏరియాలో మహిళా కార్మికులు వేధింపులకు గురవుతున్నారని, అయినప్పటికీ ఏఐటీయూసీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి పరిరక్షణకై నూతన బుగ్గల కేటాయింపుల కోసం, కార్మిక సమస్యలపై సైతం ఐఎన్టీయూసీ పోరాటాలు నిర్వహిస్తుందని, ఐఎన్టీయూసీ పోరాటాలను కార్మికులందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, యూనియన్ నాయకులు గొర్ల శ్రీనివాస్, బుస్స రాజేష్, ఐలవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 25-06-2023


## జోరుగా అక్రమ మొరం తవ్వకాలు



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లరెడ్డి గ్రామ శివారులో జోరుగా అక్రమ మొరం తవ్వకాలు జరుగు తున్నాయి.గత మూడు రోజులుగా పర్మిషన్ లేకుండా యదేచ్చగా కొన సాగిస్తున్నారు. అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

## నిండు ప్రాణాలు కాపాడిన ఎంపీపీ,మాజి జడ్పీటీసీ



టైమ్ ఆఫ్ వార్త - బిక్కనూర్

భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన ఎల్లవ్వ అనే మహిళ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా వైద్యులు ఏ నెగటివ్ రక్తం కావాలని సూచించారు.వారు వెంటనే వారి బంధువులు మిత్రులని రక్తం కావాలని ప్రయత్నం చేశారు. చాలా చోట్ల వెతికిన ఆ రక్తం దొరకలేదు.రక్తం లేక రోగి ప్రాణాలమీదికి వస్తుంది.. అనోటా ఇనోటా ఎల్లవేళలా నిరంతరం ఆదుకునే రామారెడ్డి ఎంపీపీ దశరథ రెడ్డి, సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు గార్లను వారి బంధుమిత్రులు ఫోన్ లో వారి ఆవేదన తెలిపారు.ఆ ఇద్దరు దయార్ద హృదయలు తక్షణమే గొల్లపల్లి గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు మల్లేష్ కి ఈ విషయం వివరించారు.వెంటనే స్పందించిన మల్లేష్ తమ గ్రామానికి చెందిన యువకుడు రక్తం ఇవ్వడానికి ముందుకు వచ్చాడని సమాచారం అందించాడు.వెంటనే జోగు నవీన్ అనే యువకుని కామారెడ్డికి పిలిపించి రక్తం ఇప్పించి రోగి ప్రాణాలు కాపాడినరు. దీంతో ఆ కుటుంబ సభ్యులు ఎంపీపీ మాజీ జెడ్పిటిసి గొల్లపల్లి గ్రామ అధ్యక్షులకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు సమయానికి వచ్చి రక్తం ఇచ్చిన నవీన్ ను ప్రజా ప్రతినిధులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోతుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది : బండి రమేష్

**రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.. శేరి సతీష్ రెడ్డి**

**సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**

**రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు కృతజ్ఞతలు**

**కూకట్ పల్లి రైతు బజార్ లో హర్షం వ్యక్తం చేసిన రైతులు**

**సీఎం రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేతలు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కూకట్ పల్లి రైతు బజార్ లో పాలాభిషేకం చేశారు. గత ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని మేనిఫెస్టోలో పెట్టిన నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల క్రితం మంత్రివర్గ సమావేశం ఏర్పాటుచేసి ఏకగ్రీవంగా రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని తీర్మానం చేశారు. దీనికి హర్షం వ్యక్తం చేస్తూ కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్ పల్లి రైతు బజార్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు.ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ చేయించడం ఇది చరిత్రలో సురిస్థిరమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ వారికి ఇబ్బందులు తలెత్తితే ఆదుకునే ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అయినప్పటికీ కెసిఆర్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై టిఆర్ఎస్ నేతలు తరచు విమర్శలు చేస్తూ ప్రజలకు దూర మవుతున్నారని ఆ పార్టీ దుకాణం బంద్ అవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసలైన నిరుపేదల కోసం పని చేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేసే కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలు ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు కార్యక్రమంలో పాల్గొన్నవారు డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, అరవింద్ రెడ్డి,రజితమ్మ, జోజమ్మ ,మేకల మైకల్,సంజీవరావు,బాబ్జి కుమార్, రేష్మ బి బ్లాక్ అధ్యక్షురాలు, నాగమల్లేశ్వరరావు, రవికుమార్,నలిని కాంత్, శివ చౌదరి,రాజేందర్,అబ్దుల్ బాకీ, ఎక్స్ కౌన్సిలర్ చంద్రశేఖర్, బండి సుధా, క్రిస్టఫర్,లుంగీ రాజు, శైలేష్ యాదవ్, రాజేష్ గౌడ్, అక్బర్, వెంకటేశ్వరరావు,సుందరి,రేణుక,రమ్య,పద్మావతి,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు...

# జూలై 1న జాతీయ బంజారా సదస్సు విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద

జులై 1వ తారీకు నాడు చలో రవీంద్ర భారతి హైదరాబాద్ లో లంబాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భావం! దినోత్సవం సందర్భంగా జాతీయ బంజారా సమ్మేళన సదస్సు నిర్వహించడం జరుగుతుంది.జాతీయ బంజారా సమ్మేళనం లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాప అధ్యక్షులు బెల్లయ్య నాయక్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. అని లంబాడ హక్కుల పోరాట సమితి(విద్యార్థి విభాగం) ఉమ్మడి నిజాంబాద్ జిల్లా లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ జీవన్ మాట్లాడుతూ మా తాండా లో మా రాజ్యం అనే నినాదంతో మేము ఎంత మంది మో మాకు అంత వాటా,అనే నినాదంతో 1997 జులై 1 ఒకటవ తారీఖున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నందు లంబాడి హక్కుల పోరాట సమితి (యల్. యచ్. పి. యస్) అనే సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సంఘం ఏర్పడి నేటికీ 28 సంవత్సరాలు అవుతున్నదని. సంఘము ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ బంజార జాతి సంఘాల ప్రతినిధులతో హైదరబాద్ నగరంలో జరిగే జాతీయ బంజారాసమ్మేళనం సమావేశము ఉంటుందని, కావున ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుండి లంబాడి మేధావులు పెద్దలు, విద్యార్థులు అందరూ కదిలి రావాలని మనవి చేశారు.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి గారు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారు పాల్గొంటారు.సమావేశ ముఖ్య ఉద్దేశం బంజారా భాషను లిపిని గుర్తించి రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో చేర్చాలని మన రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని వారు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు రాథోడ్ చతుర్ సింగ్( పిఎసిఎస్ డైరెక్టర్)శ్రీకాంత్ నాయక్ ప్రకాష్ నాయక్ పాల్గొన్నారు .

# నిబంధనల మేరకే విద్యాసంస్థల బస్సులు నడపాలి

**లేనిపక్షంలో చట్టపరంగా కఠిన చర్యలు .. పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



విద్యాసంస్థల బస్సులను, వాహనాలను తప్పనిసరిగా మంచి కండిషన్లో ఉంచుకోవాలని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి, నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్, ఐజి ఆదేశాల మేరకు సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్లో విద్యా సంస్థల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, పిల్లలను పాఠశాలలకు తీసుకువెళ్లే వాహనాలను తప్పనిసరిగా మంచి కండిషన్ లో ఉంచు కోవాలని సూచించారు. ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫైర్ సేఫ్టీ కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ అన్ని తప్పనిసరిగా ఉండాలన్నారు.విద్యా సంస్థల వాహనాలు నడిపి డ్రైవర్లు తప్పకుండా యూనిఫామ్ ధరించాలని సూచించారు. ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని వాహనాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి అనుమతులు పత్రాలు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల వాహనాలను నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్య సంస్థలకు విద్యార్థులు తరలించే వాహనాలలో పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదని,వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పి.బి.ఆర్



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , నాయకులు పోచారం సురేందర్ రెడ్డి . వారి వెంట నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నాయకులు యం. రాజీవ్ రెడ్డి, తదితరులు, ఉన్నారు.

## కన్వేయన్స్ డ్రైవర్లకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



సింగరేణి ఏరియా పరిధిలోని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్లకు గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, వెంటనే వారికి పెండింగ్ వేతనాలు చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) అనుబంధ కన్వేయన్స్ డ్రైవర్ల సంఘం ఏరియా నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో యూనియన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, విధులు నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ, తమకు గత రెండు నెలలుగా వేతనాలు లేకపోవడంతో ఆర్థికంగా కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. వేతనాల కోసం వాహనాల యజమానులను అడిగిన బిల్లులు అయితేనే ఇస్తామంటు నెలలు గడుపుతున్నారని, అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.బిల్లులతో సంబంధం లేకుండా కార్మికులకు ప్రతి నెలా 7న వేతనాలు ఇవ్వాలని యాజమాన్యం ఉత్తర్వులు ఇచ్చిన, ఆచరణలో మాత్రం అమలు కావడం లేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి నెల వేతనాలు వచ్చిన, పెరిగిన ధరలకు వచ్చే జీతం ఏ మాత్రం సరిపోవడం లేదని, నెలలు తరబడి వేతనాలు రాకపోతే ఏలా తమ కుటుంబాలను పోషించుకోవాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి, పెండింగ్ లో ఉన్న వేతనాలను ఇప్పించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కన్వేయన్స్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిక్కనూర్ ఎమ్మార్వో శివప్రసాద్ , మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎమ్మార్వో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. మండలపలు గ్రామాల నుంచి ప్రజలు సమస్యలను విన్నవించినట్లు తెలిపారు. వాటిని సంబంధిత అధికారులకు వివరించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

## మండల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో జూన్ 26న నిర్వహించు 23వ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని సభ్యులు సకాలంలో హాజరై, విజయవంతం చేయాలని మండల ఎంపిపి గుర్రం మంగ గౌడ్,ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ లు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ సమావేశానికి మండల జడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు, మండలకో ఆప్షన్ సభ్యులు,మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 25-06-2023



## ఎమ్మెల్యే పీ.ఎస్.ఆర్. నాయకులు పి.బి. ఆర్. లను మర్యాదపూర్వకంగా కలిసిన యువ సైన్యం ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో ఉన్న ఆయన వెంట నడుస్తామని బాన్సువాడ పి బి ఆర్ యువ సైన్యం ప్రతినిధులు తెలిపారు. బాన్సువాడలో సోమవారం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ని కలిసి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పి బి ఆర్ యువ సైన్యం ప్రతినిధులు హౌసుల అరుణ్ కుమార్, మీ ట్టు, పకోడం రాజు, అజ్మత్, అనిల్ ,సాయి, బాలు, తదితరులు, ఉన్నారు.

## మంత్రులు కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలిసిన ఏనుగు రవీందర్ రెడ్డి వర్గీయులు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:





ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే కాంగ్రెస్ కార్యకర్తలపై పోచారం వర్యులు దాడులు చేస్తున్నారని పార్టీ ఇంచార్జ్ రవీందర్ రెడ్డి వర్గీయులు సోమవారం మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబీర్, మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లను కలిసి తమ గోడును వెలబుచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలల్లో పార్టీని పటిష్టంగా చేసిన పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డిని కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు య లమంచిలి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ సింగ్ రాథోడ్, నాయకులు పాత బాలకృష్ణ గుప్తా, సోమశేఖర రావు, మంత్రి గణేష్, నందు పటేల్ తో పాటు ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం ముఖ్య అనుచరులు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలకు వెంటనే పరిష్కారం..

### జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లుఅధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 206 దరఖాస్తులను అదనపు కలెక్టర్ రెవిన్యూ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.పెన్షన్-20, ఉద్యోగాల కొరకు,16 ధరణి-50, 2బి హెచ్ కే -50, ఇతర సమస్యలు-70 మొత్తం-206 దరఖాస్తులుజి ఈ ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య,డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,కలెక్టరేట్ ఏవో యూనస్,సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ వినతిపత్రం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సాధన కమిటీ (జేఏసీ)నాయకులు కోరారు.ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కువినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ,పట్టణ మున్సిపాలిటీకి పాలకవర్గం లేక గత కొన్ని సంవత్సరాలుగా పాలన అస్త వ్యస్తంగా మారిందని తెలిపారు.ఎన్నికల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ఎన్నికలు జరిగేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసి గుడికందుల రమేష్,మేసినేని అరుణ్ కుమార్,కస్తూరి శ్రీనాథ చారి,రామంచ తిరుపతి,ఎండి ముజాహిద్, పాలమాకుల భీమ్సేన్,మూడారపు శేఖర్,సోనాల్ శర్మ,గంట రాకేష్,కాసర్ల రంజిత్ పాల్గొన్నారు.

# నీట్ నుంచి బయటకు రావాలి

**దానివల్ల తెలంగాణకు నష్టం**
**సుప్రీంలో సీఎం పిటిషన్ వేయాలి**
**పరీక్ష నిర్వహణలో కేంద్రం ఫ్లాప్**
**'పది'పై స్పందించిన సంజయ్ ఇప్పుడెందుకు మాట్లాడట్లేదు?**
**మాజీ ఎంపీ వినోద్‌కుమార్**




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నీట్ నిర్వహణలో కేంద్రం అట్టర్‌ఫ్లాప్ అయిందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. నీట్‌తో తెలంగాణ విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, అందులోంచి రాష్ట్రం బయటకు రావాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని, మంచి న్యాయవాదితో రాష్ట్రం తరఫున వాదనలు వినిపించాలని సూచించారు. తెలంగాణభవన్‌లో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 24 లక్షల మంది నీట్ రాశారని, వారందర్నీ గందరగోళ పరిచేలా ప్రశ్నపత్రం లీక్ అయిందని, ఆదివారం నీట్ పీజీ పరీక్ష జరగాల్సి ఉంటే పది గంటల ముందు వాయిదా వేసినట్టు ప్రకటించారని చెప్పారు. విద్యార్థులు దుబాయ్ నుంచి కూడా పరీక్ష రాసేందుకు వచ్చారని, పరీక్ష కేంద్రం ఉన్న నగరాలకు వ్యయ ప్రయాసాలకోర్చి చేరుకున్నారని తెలిపారు. కేంద్రం చివరి నిమిషంలో నీట్ పీజీ పరీక్షను రద్దు చేయడం వల్ల ఎంతోమంది విద్యార్థులు నష్టపోయారని, ఆందోళన, ఒత్తిడికి లోనయ్యారని చెప్పారు. నీట్ యూజీలో అవకతవకలు జరిగినప్పుడే పీజీ పరీక్షకూడా వాయిదా వేస్తే బాగుండేద న్నారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాలన్నింటిలో నీట్ ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని, కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. గుజరాత్, హర్యానా, బిహార్, మహారాష్ట్రలోనే పేపర్ లీక్ అయిందని, బిహార్‌లో పేపర్ లీక్ వెనక ఎన్డీయే నేత ఉన్నట్టు ఓ పత్రికలో వార్త కూడా వచ్చిందని చెప్పారు. గొర్రెల, బర్రెల కొనుగోలు కుంభకోణంలో ఈడీ విచారణ జరుపుతదని బీజేపీ ఎంపీ రఘునందన్ అన్నారని, మరి లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే నీట్ అవకతవకలపై ఈడీ దర్యాప్తు అకర్లేదా అని, దీనికి పీఎంఎల్ఏ యాక్ట్ ఎందుకు వర్తించడంలేదని ప్రశ్నించారు. చిన్న కేసులకే ఈడీని పంపే మోదీ, నీట్ అవకతవకలపై ఎందుకు రంగంలోకి దింపలేదని, సుపరిపాలన అంటే ఇదేనా? అని నిలదీశారు. గతంలో పదో తరగతి ప్రశ్నపత్రం లీక్ అయిందని బండి సంజయ్ ఆరోపణలు చేశారని, కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలన్నారని, హైకోర్టుకు కూడా వెళ్లారని, మరి ఇప్పుడు కేంద్ర మంత్రి అయిన బండి నీట్ వ్యవహారంపై ఎందుకు మాట్లాడడంలేదని ప్రశ్నించారు. నీట్‌పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో నీట్‌పై చర్చించాలని, ఎన్డీయేలో ఉన్న చంద్రబాబు కూడా నీట్‌పై స్పందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్రనేత వంటేరు ప్రతాప్‌రెడ్డి, నాయకులు సీ కల్యాణ్, పావనిగౌడ్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు అవకాశం

### అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



సోమవారం కలెక్టర్ ఛాంబర్ లోనీ సమావేశ మందిరంలో హాకింపేట, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు 28వ తేదీన జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ అవుట్డోర్ స్టేడియంలో జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లోనీ సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని, విద్యార్థుల ఎంపిక వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 28వ తేదీన జిల్లా స్థాయిలో నిర్వహించనున్న ఎంపికకు సంబంధించి అన్ని ఏర్పాట్లు జిల్లా క్రీడల అధికారినీ ఆదేశించారు.ఇతర వివరాలకు 9347344440, 9493594388 నంబర్లును సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి నాగరాజు, శ్రీనివాస్, మాధవరెడ్డి, దేవేందర్ రెడ్డి,లుపాల్గొన్నారు.

## ఉత్పత్తి లక్ష్యసాధనకు అంకితభావంతో పని చేయాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో, అంకితభావంతో పనిచేయాలని ఏరియా జిఎం ఏ మనోహర్ సూచించారు. సోమవారం ఆయన జిల్లాలోని సింగరేణి మందమర్రి ఏరియాలోని కాసీపేట 1 గనిని సందర్శించారు. ముందుగా గని ప్లాన్లను పరిశీలించి, అనంతరం గనిలోని 3 సీమ్-10 స్టోవింగ్ ప్యానల్ ను, వివిధ పని స్థలాలను స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి, ఉత్పాదకత పెంపొందించడానికి తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు సలహాలు, సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ వి రామదాసు, గని మేనేజర్ భూశంకరయ్య, గని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగదీశ్వర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు...

### శుభాకాంక్షలు తెలియజేసిన ఇంచార్జి బండి రమేష్, జీవిర్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి. జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుక లు నల్లగండ్లలోని వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పండ్ల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మున్ముందు మరెన్నో ఉన్నతపదవులను పొందాలని అకాంక్షించారు.

## రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తా

### మంచిర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం జనార్ధన్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవికి న్యాయం చేసేలా, అహర్నిశలు కష్టపడుతూ, రైతుల పక్షాన, రైతుల కోసం నిలబడి, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం జనార్ధన్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెందిన తాను కాంగ్రెస్ పార్టీకి గత 25 సంవత్సరాలుగా కష్టపడి పనిచేసినందుకు, తన సేవలను గుర్తించిన అధిష్టానం మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, టిపిసిసి సభ్యుడు నూకల రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన పదవికి న్యాయం జరిగేలా రైతుల సంక్షేమం కోసం పాటుపడతానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను మండలాలు చెందిన పలువురు శాలువతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో మరింత అభివృద్ధి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కాకా వెంకటస్వామి మనవడు, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వెంకటస్వామి తనయుడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నాయకత్వంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం, చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ నేత, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ తెలిపారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గడ్డం వంశీకృష్ణ అతి చిన్న వయస్సులోనే ఎంపీగా గెలుపొంది, మంగళవారం పార్లమెంట్లో ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతుందని, ఆయన ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరు కలిసి బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టి, సంబరాలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు హాజరై ,విజయవంతం చేయాలని కోరారు.

TIMES OF VARTHA (25-06-24)F_times of varha main (13-2).qxd 6/25/2024 5:59 AM Page 6





# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**41 సంవత్సరాల స్నేహ బంధం..**

**ఆత్మీయ సమ్మేళనంనకు**

**10 సంవత్సరాలు పూర్తి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి



కేసముద్రం మండల కేంద్రం లోని గణపతి మినీ ఫంక్షన్ హాల్ లో కేసముద్రం జడ్పి హై స్కూల్ కి చెందిన 1982-1983 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుని 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని, తాము చదువు కున్న పాఠశాల లో కలుసుకుని వారు ఆత్మీయ తను చాటుకున్నారు. 41 సంవత్సరాల క్రితం విడిపోయిన విద్యార్థులు విడిపోయి న చోటే కలుసుకోవడంతో సభా ప్రాంగణం అంతా ఆత్మీయ పలకరింపులతో, కరతాళ ధ్వనులతో, కేరింత లతో భావోద్వేగాలతో, సభ ప్రాంగణం నిండిపోయింది. అనంతరం 1982 -1983 ఎస్ఎస్‌సి బ్యాచ్‌లో ఈ సంవత్సరం మా నుండి భౌతికంగా దూరమైన, ఏండి అమీర్, లక్ష్మయ్య, ధనసరి అనసూయలకు రెండు నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో ఒక చోట కలుసుకొని, చిన్న నాటి జ్ఞపకాలను గుర్తు చేసుకున్నారు. ఆట పాటలతో ఆనందముగా గడిపారు. అనంతరం చదువు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ 41 సంవత్సరాల తర్వాత కూడ మమ్ములను గుర్తుంచుకొని పిలిచి సన్మానించడం చాలా ఆనందముగా ఉందని అన్నారు. సాయంత్రం వరకు ఆట పాటలతో అలరించారు.సాయంత్రం వరకు సంతోషంగా గడిపిన వారు చివరికి బరువెక్కిన హృదయాలతో తిరిగి వాళ్ళ ప్రదేశాలకు బయలుదేరి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మచ్చ ఐలయ్య, పోలేపల్లి సంజీవ రెడ్డి, అమరేందర్, రాజకుమార్, జాల శ్యామ్ సుందర్ రావు, దుశెట్టి అశోక్, కరెంట్ శ్రీను,గంధం శ్రీను, మురళి కృష్ణ, శ్రీరామ్ సత్యం, మంచన మనోహర్, పొక్కుల సదానందం, ఓలం శ్రీనివాస్, సాంబమూర్తి, రాంమొహనా చారి,




కొండల్,లవకుమార్, రమాదేవి, నిర్మల, పుష్ప, గౌసియా,రుద్ర ఉమారాణి, బేబీ సరోజన తదితరులు పాల్గొన్నారు..

# నా రాజకీయ ప్రస్థానం ఇక్కడ మొదలైందో తిరిగి ముగింపు అక్కడికే వచ్చింది..

**పోచారం శ్రీనివాస్ రెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

దేశ రాజధాని ఢిల్లీలో ఏ ఐసీసీ అగ్ర నేతలను మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకొని సన్మానాలు చేసిన అనంతరం అయినా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నా రాజకీయ ప్రస్థానం ఎక్కడ మొదలైందో తిరిగి ముగింపు అక్కడికే వచ్చిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత గత ఆరు నెలలు గా జరుగుతున్న ప్రభుత్వ పనితీరు, పరిపాలన, అంకితభావంను సీనియర్ నాయకునిగా, శాసనసభ్యునిగా గమనించాను. రాష్ట్ర ప్రగతి జరగాలన్నా, పేదల కష్టాలు తీరాలన్నా, రైతులు హాయిగా ఉండాలన్నా రేవంత్ రెడ్డిని బలపరచాలనే ఉద్యేశంతో వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. నాతో పాటుగా నా కుమారుడు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, మా బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరం కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరాం.ఈరోజు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ ని కూడా కలవడం జరిగింది.రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాను. మంచి ఫలితాలు వస్తాయి. రేవంత్ రెడ్డి సమర్థవంతమైన ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుంటున్నారు. నేను రేవంత్ రెడ్డి ని మనఃస్పూర్తిగా అభినందిస్తున్నాను.అందరం కూడా రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలి.నేను ఏడు సార్లు శాసనసభ్యునిగా విజయం సాదించాను. 1977 లో నా రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీతోనే మొదలైంది. తరువాత టిడిపి, టిఆర్ యస్ లలో పనిచేశాను. ఇప్పుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తిరిగి కాంగ్రెస్ లోకి వచ్చాను.నా రాజకీయ ప్రస్థానం ఎక్కడ మొదలైందో తిరిగి ముగింపు అక్కడికే వచ్చింది అని తెలిపారు. ఆయన వెంట వారి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు, ఉన్నారు.

# ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గేను కలిసిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ






ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్, కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్సి లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి 24 అక్బర్ రోడ్డు లోని ఏఐసీసీ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి .ఇటీవల పార్టీలో చేరిన పోచారం ని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు పరిచయం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .ఈ సందర్భంగా ఖర్గే ని శాలువాతో సన్మానించిన పోచారం . ఆయన వెంట ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , నాయకులు పోచారం సురేందర్ రెడ్డి , యం రాజీవ్ రెడ్డి తోపాటు తదితరులు ఉన్నారు.

# జేబు దొంగను పోలీసులకు అప్పగించిన హయత్ నగర్ డిపో ఆర్టీసీ సిబ్బంది



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ప్రయాణికుల్ల నటిస్తూ ఆర్టీసీ బస్సుల్లో ఫుట్ బోర్డుపై ప్రయాణం చేస్తూ బస్సులో ఎక్కి దిగే ప్రయాణికుల్లో డబ్బులు బంగారు ఆభరణాలు విలువైన వస్తువులు కలిగిన వారిని టార్గెట్ గా చేసుకొని జేబు దొంగతనాలకు పాల్పడే ముఠాకు చెందిన ఒక దొంగను హయత్ నగర్ వన్ బస్ డిపోకు చెందిన సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ఆ దొంగను పోలీసులకు అప్పగించిన సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ వన్ బస్ డిపో మేనేజర్ జలగం విజయ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ వన్ డిపోకు చెందిన డ్రైవర్ చక్రపాణి, కండక్టర్ జయశ్రీ ఈనెల 22న చౌటుప్పల్ బస్సులో స్పెషల్ డ్యూటీ చేస్తున్న క్రమంలో సాయంత్రం ఏడు గంటల సమయంలో జేబు దొంగతనాలకు పాల్పడే ఏడుగురు సభ్యులు కలిగిన ముఠా ఎల్బీనగర్ బస్ స్టాప్ వద్ద బస్సు ఎక్కి బస్సులో ప్రయాణిస్తున్న తూప్రాన్ పేటకు చెందిన వృద్ధుని వద్ద డబ్బులు దొంగిలించి పారిపోవడం జరిగింది.సోమవారం ఆర్టీసీ బస్సులో డ్రైవర్ చక్రపాణి కండక్టర్ జయశ్రీ విధులు నిర్వర్తిస్తుండగా ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద జేబు దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా బస్సు ఎక్కడం,ఆ ముఠా సభ్యులు గత మూడు రోజుల క్రితం వృద్ధుని వద్ద డబ్బులు దొంగిలించిన వారిగా కండక్టర్ జయశ్రీ గుర్తించి డ్రైవర్ చక్రపాణికి విషయాన్ని చెప్పడం జరిగింది. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ చక్రపాణి జేబు దొంగల ముఠాను పట్టుకోవడానికి ప్రయత్నించగా అందులో కొందరు పారిపోగా ఒక జేబుదొంగ చక్రపాణి చేతికి చిక్కడం జరిగింది. వెంటనే ఆ జేబు దొంగను ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో అప్పగించి ఫిర్యాదు చేయడం జరిగిందని డిపో మేనేజర్ తెలిపారు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించి జేబుదొంగతనాలకు పాల్పడుతున్న జేబు దొంగను పట్టుకున్న ఆర్టీసీ సిబ్బందిని పోలీసులు ప్రయాణికులు అభినందించారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురు చూపులు..

**కాలేయ వ్యాధితో బాధపడుతున్న బాలిక..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలో ఓ చిన్నారి కాలేయా వ్యా ధితో బాధపడుతూ అపన్నాహస్తం కోసం ఎదురుచూ స్తోంది.ఆబాలిక తల్లిదండ్రులు కోమటి మల్కయ్య, సుస్మిత లు మాట్లాడుతూ... తమ కూతురిని ఆదుకోవాలని వారు వేడుకున్నారు.ఎడపల్లి గ్రామానికి చెందిన కోమటి మల్కయ్య సుస్మిత లకు ముగ్గురు కూతుళ్ళు ఉన్నారు.ఎనిమిది సంవత్సరాల తమ కూతురు తనుశ్రీ పుట్టిన నాటి నుండి ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయిస్తున్నట్లు తండ్రి కోమటి మల్కయ్య తెలిపారు. ఇప్పటి వరకు అప్పు సొప్పు చేసి తమ పాపను కాపా డుకుంటున్నామని,లివర్ మార్పిడి చేయాలని డాక్టర్ లు చెప్పారని అన్నారు.లివర్ ట్రాన్స్ లేట్ చేయడానికి డబ్బులు పెద్దమొత్తంలో ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారని,కానీ తమ వద్ద అంత పెద్దమొత్తంలో డబ్బులు లేవని,ఇప్పటివరకు 20లక్షల వరకు వైద్యానికి ఖర్చు పెట్టడం జరిగిందని ఆయన వాపోయాడు.కాలేయ మార్పిడి చేస్తేనే పాపా బ్రతుకుతుందని డాక్టర్ లు చెప్పారని తండ్రి మల్కయ్య విలపించారు.తమ కూతురికి లివర్ ట్రాన్స్లేషన్ చేసేందుకు మనసున్న దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయాలనీ బాధిత తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.పాపను బ్రతికించుకునేందుకు దాతలు స్పందించి బాధితుడైన తండ్రి మల్కయ్య యొక్క ఫోన్ నెంబర్ కు 9866702812.. సంప్రదించి ఆపన్నా హస్తం అందించాలని కోరుతున్నారు.

# ఇంటర్ సప్లి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన మహబూబాబాద్ ప్రభుత్వ కళాశాల విద్యార్థినిలు

**అభినందనలు తెలియజేసిన కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల,మహబూబాబాద్ విద్యార్థినిలు, నేడు విడుదల చేసిన అడ్వాన్స్ సప్లిమెంటరీ ప్రథమ సంవత్సరం పరీక్షల ఫలితాలలో ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, కళాశాల అధ్యాపక బృందం వారికి అభినందనలు తెలియజేశారు. బైపీసీలో విభాగంలో తాటి అశ్విత 425/ 440, ఎంపీసీ విభాగంలో డి. సౌజన్య 433/ 470, వీ జాస్మిన్ 425 /470 ఈ. అంజలి 400/ 470 లతో జిల్లాస్థాయి ర్యాంకులు సాధించారు.

# నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రినీ తనిఖీ చేసిన జాతీయ వైద్య కమిషన్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



స్థానిక మెదక్ పట్టణం లోని పిల్లకొట్యల్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రి నీ జాతీయ వైద్య కమిషన్ సభ్యులు పరిశీలించి, తనిఖీ చేశారు.కళాశాల, ఆసుపత్రి నిబంధనలు పాటించలని,బోధన,నియమాలను పాటిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని కమిషన్ సభ్యులు సూచించారు. కమిషన్ వైద్య అర్హతల గుర్తింపును , వైద్య పాఠశాలలకు అక్రిడిటేషన్ , వైద్య అభ్యాసకులకు రిజిస్ట్రేషన్ వైద్య అభ్యాసాన్ని పర్యవేక్షణ ,వైద్య మౌలిక సదుపాయాలను పరిశీలించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్టాత్మక ప్రణాళిక, చేసుకోవాలని కోరారు.కమిషన్ సభ్యులు డా:దాస్, డా:కుశ్నూర్ షేఖ్, డా:సుష్మా కుషాల్ కటారియా ,కలెక్టర్ రాహుల్ రాజ్, ప్రిన్సిపల్ డా:రవీందర్ కుమార్, కృష్ణారెడ్డి , డా: చంద్ర శేఖర్, ఏ ఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక టిప్పర్లను పట్టుకున్న పోలీసులు

**సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలింపు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం పరిధిలోని ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసక టిప్పర్లను సోమవారం తెల్లవారుజామున ఎడపల్లి ఎస్ఐ.వంశీ కృష్ణ రెడ్డి తమ సిబ్బందితో వెంబడించి పట్టుకున్నారు.ఎస్ఐ. వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... బోధన్ మండలం కొప్పర్గ గ్రామం మంజీర నది నుండి అక్రమంగా ఇసుకను మూడు టిప్పర్లలో ఎడపల్లి మండలం మీదుగా నిజామాబాద్ కు తరలిస్తున్నారని అయన తెలిపారు. అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి తమ సిబ్బందితో వెంబడించగా జాన్కంపేట్ శివారులో మూడు ఇసుక టిప్పర్లను పట్టుకున్నారు.ఇసుకకు సంబంధించిన "వే" బిల్లులు అనుమతి పత్రాలు లేకపోవడంతో మూడు ఇసుక టిప్పర్లను ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# దశదిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థ నారాయణపురం

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు పెద్దగోని యాదయ్య గౌడ్ దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,ఎనుముల శేఖర్ రెడ్డి, పాలకూర స్వామి గౌడ్, పెద్దగోని విష్ణు గౌడ్, మినుగు గోపాలు,అంతటి స్వామి గౌడ్, దూసరి వెంకటేష్ గౌడ్,ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, అబ్బనగొని వంశీ, పెద్దగోని గిరి గౌడ్, కొండ్రెడ్డి చిన్న నరసింహ,మొగుదాల యాదగిరి, సుర్వి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్‌గా హేమంత్ కేశవ్ పాటిల్ బాధ్యతల స్వీకరణ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్.బి.నగర్ ప్రతినిధి:

జిహెచ్ఎంసి ఎల్ బి నగర్ జోనల్ కమిషనర్ గా హేమంత కేశవ్ పాటిల్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం రెవెన్యూ డిపార్ట్ మెంట్ లో విధులు నిర్వర్తిస్తున్నా హేమంత కేశవ్ పాటిల్ కు జోనల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టగా, జోనల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించిన పంకజ నూతన జోనల్ కమీషనర్ కు పుష్పగుచ్చం అందజేసి కార్యాలయంలోకి సాధారంగా ఆహ్వానం పలికారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ..

### ఒకరి మృతి... ముగ్గురికి గాయాలు..





టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఒకరు మృతి చెంది, ముగ్గురికి గాయాలు అయిన ఘటన సోమ వారం బోధన్ పట్టణ శివారులో చోటు చేసుకుంది. పట్టణ సీఐ వీరయ్య తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదు దారుడు రావుల సాయిలు, తండ్రి రావుల రాములు తన పించన్ డబ్బులు తీసుకోవడానికి బోధన్ పట్టణంలోని ఏకచక్ర నగర్ నుండి తన **TS** 16 **FE** 5434 నెంబర్ గల మోటార్ సైకిల్ పై భార్య మార మ్మ, కొడుకు షాదుల్లాతో కలిసి కోటగిరి మండల కేంద్రానికి వెళ్తున్న క్రమంలో బోధన్ పట్టణ శివారు చెక్కి క్యాంప్ దగ్గరకు చేరు కోగానే ఎదురుగా మోటార్ సైకల్ ను అతి వేగంగా నడిపించుకుంటూ వచ్చిన వ్యక్తి రావుల రాములు మోటార్ సైకిల్ కు ఢీ కొట్టడం జరిగిందన్నారు. దీంతో రావుల రాములు అక్కడికక్కడే మృతి చెందినట్లు సీఐ తెలిపారు. రాములు భార్య మారమ్మ కుమారుడు షాదుల్ల, ఢీ కొట్టిన వ్యక్తి కి గాయాలయ్యాయని అన్నారు. మృతి చెందిన రాములు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ మార్చురికి తరలించగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.


## జరగబోవు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి??

- తెలుగుదేశం హయాంలోనే భువనగిరి నుండి ఎలిమిటెడ్ ఎలిమినేటి మాధవరెడ్డి
- ఆలేరు ఎస్సీ నియోజకవర్గ నుండి మోత్కుపల్లి నర్సింహులకు మంత్రి పదవులు
- ప్రొటోకాల్ కు మాత్రమే పనికోచ్చే బిఆర్ఎస్, కాంగ్రెస్ హయంలో ఆలేరు ఎంఎల్ఏలకు విప్ పదవులు..
- అసెంబ్లీ ఇరు నియోజకవర్గాలలో జరిగిన ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గాలదే అధిపత్యం..
- ప్రతి ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గాలకు గెలిపించే మెజార్టీ బీసీలే?
- యువ ఎమ్మెల్యే బీర్లకు మంత్రి పదవి దక్కాల్సిందే అంటున్న ఇరు నియోజకవర్గాల బీసీలు??

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భువనగిరి లోకసభ పరిధిలోని భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు భౌగోళికంగా ప్రాధాన్యత కలిగిఉన్నది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఎగిసిపడిన రోజుల్లో సైతం కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న విషయం తెలిసింది. పోరాట పటిమ కల్గిన వీర యోధు లకు కన్న గడ్డ భువనగిరి ఆలేరు నియోజకవర్గాలు.. చరిత్ర పుటల్లోకి వెళితే తెలుగుదేశం ప్రభుత్వ హాయంలోనే భువనగిరి నియోజకవర్గం నుండి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి, ఆయన సతీమణి ఉమా మాధవ రెడ్డిలు తెలుగుదేశం ఆవిర్భవించిన అనంతరం 1985 నుండి 2009 వరకు సుదీర్ఘకాలంగా నియోజకవర్గ ప్రజలు వారిని ఎమ్మెల్యేలుగా ఎన్నుకోవడమే గాక రాష్ట్ర క్యాబినెట్ హెూదా మంత్రులుగా కొనసాగారు. 1952, 1950లో రవి నారాయణ రెడ్డి ఎమ్మెల్యే కాగా, 1967,1972 9కొండా లక్ష్మణ్ బాబూజీ (బి సి) రెండుసార్లు కొమ్మిడి నరసింహారెడ్డి తదనంతరం టిఆర్ఎస్ హయంలో పైళ్ళ శేఖర్ రెడ్డి రెండుసార్లు, తదనంతరం 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కుంభ అనిల్ కుమార్ రెడ్డి విజయం సాధించారు. 17 సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 15 సార్లు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే ఎమ్మెల్యేలుగా ఎన్నికైన విషయం తెలిసిందే. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గానికి వస్తే 19 52 వరకు జనరల్ నియోజకవర్గంలో ఉన్న ఆలేరు నియోజకవర్గం 1978లో ఎస్సీ నియోజకవర్గ ఎస్సీ నియోజకవర్గంగా ఎలక్షన్ కమిషన్ ప్రకటించింది. 1952లో, 1957లో జరిగిన ఎన్నిక ల్లో ఆరుట్ల కమలాదేవి సిపిఐ అభ్యర్థిగా విజయ సాధించింది అనంతరం 1967, 1972లో జరిగిన ఎన్నికల్లో పున్నారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికయ్యారు.1978 ఆలేరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గంగా ప్రకటించడంతో కాంగ్రెస్ అభ్యర్థిగా సల్లూరు పోచయ్య ఎన్నికగాక అనంతరం 1983 తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో ఆరుసార్లు జరిగిన ఎన్నికల్లో మోత్కుపల్లి నర్సింలు విజయం సాధించడమే పలు శాఖల క్యాబినెట్ మంత్రిగా కొనసాగారు. 2004, 2008 జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా డాక్టర్ కుడుతుల నగేష్ ఎమ్మెల్యేగా ఎంపిక య్యారు. తందనంతరం ఆలేరు నియోజకవర్గం జనరల్ నియోజకవర్గంగా కావడంతో 2009లో బూడిద బిక్షమయ్య గౌడ్, కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా ఎంపికయ్యారు, 2014, 2018లో కెసిఆర్ కొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి టికెట్ ఇవ్వడంతో టిఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించిన గాక ఆమెకు విప్ పదవిని కూడా ఇచ్చారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో బీసీ అభ్యర్ధి బీర్ల ఐలయ్య టిఆర్ఎస్ అభ్యర్ధి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై 56,000 వేల ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించి విజయ డంక మోగిం చారు. భువనగిరి నియోజకవర్గ నుండి ఎలిమినేటి మాధవరెడ్డి, ఆయన సతీమణి ఉమా మాదవ రెడ్డి, ఆలేరు నియోజకవర్గం నుండి మోత్కుపల్లి నర్సింలు మాత్రమే రాష్ట్ర క్యాబినెట్ ర్యాంక్ మంత్రులుగా కొనసాగేరే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో మంత్రి పదవులు బీసీ వర్గాలకు వరించలేదని రాజకీయ పరిశీలకులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. టిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ హాయంలో నూట కట్టుకున్న వ్యతిరేకతతో ఈ నియోజకవర్గాల్లోని బడుగు బలహీన వర్గాలతో పాటు మైనార్టీ వర్గాలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడంతో తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు బహుమతిగా కాంగ్రెస్ అభ్యర్థులకు గెలిపించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా భువనగిరి, ఆలేరు నియోజకవర్గం 43 శాతం గొల్ల కురుమ గౌడ్ వర్గాల ఓటర్లు కలిగి ఉండగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల తో పాటు ఇతర బీసీ వర్గాల హెూటల్ కలుపుకొని 86% ఓటర్లు కలిగి ఉంటారు. అదేవిధంగా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కూడా హరిజన గిరిజన బీసీ మైనార్టీ వర్గాలు మూకుమ్మడిగా ఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థి ఛానల్ కిరణ్ కుమార్ రెడ్డిని రెండు లక్షల ఇరవై రెండు వేల ఓట్ల మెజార్టీతో గెలిపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బీసీ వర్గాలకు రాజకీయంగా పెద్దపీట వేయాలని యోచిస్తున్న తరుణాన ప్రజాదారణ కలిగి, నిత్యం ప్రజలతో మమేకమై వాళ్ళ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట పెంచుతున్న యువ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇస్తే భువనగిరి ఆలేరు నియోజకవర్గాలతో సమీప నియోజకవర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ ప్రతిష్టను పెంచే ఆస్కారం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అధిష్టాన బీర్ల ఐలయ్య పేరును తీసుకొని మంత్రి వర్గంలో చోటు వెనుకబడి ఉన్న ఈ నియోజకవర్గాల అభివృద్ధి శరవేగంగా చోటు చేసుకునే అస్కారం ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు.



# హిట్‌మ్యాన్ ధమాకా..





### ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం

### భారత్ 205/5, ఆస్ట్రేలియా 181/7

### 41 బంతుల్లో 92 బాదిన రోహిత్ శర్మ

గ్రాస్ఐలెట్ :
ఆస్ట్రేలియాపై భారత్ 24 పరుగుల తేడతో ఘన విజయం సాధించింది. 2023 వరల్డ్‌కప్ ఫైనల్ పరాజయానికి ప్రతీకారం తీర్చుకుంది!. కీలక సూపర్8 మ్యాచ్‌లో నెగ్గి.. ఆసీస్ సెమీఫైనల్ అవకాశాలను దారుణంగా దెబ్బతీసింది. 206 పరుగుల ఛేదనలో ఆస్ట్రేలియా 181 పరుగులే చేసింది. ఓపెనర్ ట్రావిశ్ హెడ్ (76, 43 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సలు), కెప్టెన్ మిచెల్ మార్ష్ (37, 28 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సలు) పోరాడినా ఫలితం దక్కలేదు. వార్నర్ (6), స్టోయినిస్ (2), మాక్స్‌వెల్ (20), టిమ్ డెవిడ్ (15), మాథ్యూ వేడ్ (1) భారత బౌలర్ల ముంగిట తేలిపోయారు. అర్షదీప్ సింగ్ (3/37), కుల్దీప్ యాదవ్ (2/24) ఆసీస్ ఆట కట్టించారు. అంతకుముందు, రోహిత్ శర్మ (92, 41 బంతుల్లో 7 ఫోర్లు, 8 సిక్సలు) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో కదం తొక్కటంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 205 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (31, 16 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సలు), హార్దిక్ పాండ్య (27 నాటౌట్, 17 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సలు), శివం దూబె (28, 22 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు.

### హైహై.. నాయకా! :

టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా మరోసారి తొలుత బౌలింగ్ ఎంచుకుంది. కొత్త బంతితో స్టార్క్, హాజిల్‌వుడ్ నిప్పులు చెరగటంతో భారీ స్కోరు కష్టమే అనిపించింది. విరాట్ కోహ్లి (0) డకౌట్‌గా నిష్క్రమించగా 2 ఓవర్లలో భారత్ 6/1తో పేలవంగా మొదలెట్టింది. రోహిత్ శర్మ ధనాధన్‌తో ఇక్కడ్నుంచి మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. మిచెల్ స్టార్క్ ఓవర్లో వరుసగా 6, 6, 4, 6, 0, 6తో ఆకాశమే హద్దుగా బాదేసిన రోహిత్ శర్మ ఆ ఓవర్లో ఏకంగా 29 పరుగులు పిండుకున్నాడు. దీంతో 6/1తో ఉన్న భారత్ 3 ఓవర్లలో 35/1తో దూకుడు పట్టాలెక్కింది. ఓ ఎండ్‌లో రోహిత్ శర్మ ఊచకోత కొనసాగగా.. రిషబ్ పంత్ (15) కాస్త ఇబ్బంది పడ్డాడు. స్వేచ్ఛగా విరుచుకుపడిన రోహిత్ శర్మ నాలుగు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 19 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. రోహిత్, పంత్ జోడీ రెండో వికెట్‌కు 38 బంతుల్లోనే 87 పరుగులు పిండుకోవటం మ్యాచ్‌ను మలుపు తిప్పింది. అర్థ సెంచరీ తర్వాత మూడు సిక్సర్లు, మూడు ఫోర్లు బాదిన రోహిత్ శర్మ సెంచరీని తృటిలో చేజార్చుకున్నాడు. స్టార్క్ ఓవర్లోనే వికెట్ కోల్పోయి నిష్క్రమించాడు. రోహిత్ అవుటైనా.. భారత జోరు తగ్గలేదు. సూర్యకుమార్ యాదవ్ (31), శివం దూబె (28) మిడిల్ ఓవర్లలో మెరుగా.. హార్దిక్ పాండ్య (27 నాటౌట్) డెత్ ఓవర్లలో చెలరేగాడు. రవీంద్ర జడేజా (9 నాటౌట్) ఓ సిక్సర్‌తో అలరించాడు. ఆసీస్ బౌలర్లందరూ రెండెంకల ఎకానమీతో గణాంకాలు గల్లంతు చేసుకోగా.. హాజిల్‌వుడ్ (1/14) 24 బంతుల్లో 14 పరుగులే ఇచ్చి ఆకట్టుకున్నాడు. శతకం చేజార్చుకున్న రోహిత్ శర్మ టీ20ల్లో అత్యధిక పరుగుల రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. బాబర్ ఆజమ్ (4145)ను దాటేసి 4165 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

## రక్షణ భూములివ్వండి!


(మొదటి పేజీ తరువాయి)..



రాహుల్, కేసీ వేణుగోపాల్‌తో సమావేశమై.. పీసీసీకి నూతన అధ్యక్షుడి ఎంపిక, నామినేటెడ్ పదవుల భర్తీ, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. తెలంగాణలో లోక్‌సభ సీట్లు ఆశించిన దానికన్నా తక్కువ రావడంపై ఇటీవల పార్టీ కమిటీని ఏర్పాటు చేసిన దృష్ట్యా.. ఆ అంశంపైనా చర్చిస్తారని తెలిసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరిక అంశాన్ని సైతం అధినాయకత్వం దృష్టికి రేవంత్ తీసుకెళ్లనున్నారు. మరో 13 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెసలో చేరే అంశాన్ని అగ్రనేతల వద్ద ప్రస్తావిస్తారని తెలిసింది. కాగా.. కాంగ్రెస్ ఎంపీల ప్రమాణాస్వీకారానికి కూడా సీఎం రేవంత్ హాజరుకానున్నారు. తెలంగాణ ఎంపీలు మంగళవారం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య ప్రమాణం చేయనున్నారు. రాహుల్ ప్రమాణ కార్యక్రమం సమయంలో కూడా రేవంత్ ఉండే అవకాశాలున్నాయి. కాగా, సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్ నేరుగా తుగ్లక్‌రోడ్‌లోని తన నివాసానికి వెళ్లారు. కాంగ్రెస్ తరఫున గెలుపొందిన ఎంపీలతోపాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్కతో సీఎం సమావేశమయ్యారు.

## భారీగా బదిలీలు..

(మొదటి పేజీ తరువాయి)..



గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా ఉన్న ఈవీ నర్సింహారెడ్డిని పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్‌గా నియమించింది. నాన్‌క్యాడర్ అధికారి, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ పి.ఉపేందర్‌రెడ్డిని బదిలీ చేసి, జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా నియమించింది. అవినీతి నిరోధక సంస్థ జాయింట్ డైరెక్టర్-2 వైవీఎస్ సుధీంద్రను.. హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ పోస్టులో నియమించింది. వెయిటింగ్‌లో ఉన్న పి.సీతారామ్‌ను తెలంగాణ యాంటీ నార్కొటిక్ బ్యూరోలో ఎస్పీగా నియమించింది. వీరికి సంబంధించి హెూంశాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066